ఆ ఐదు ఇసుక లారీలు ఎక్కడ?

- కొలిక్కిరాని బూర్గంపహాడ్ గుట్టు
- అధికారుల పొంతనలేని సమాధానాలు
- పాల్వంచ మండలంలో మళ్లీ 7 లారీలు సీజ్

హైదరాబాద్/ఖమ్మం/ భద్రాద్రి కొత్తగూడెం/ మలుగు, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఇసుక అక్రమ దందా వెనుక ఎవరున్నారు? ఇసుక దందా నడిపుతున్నది మంత్రులా? లేదా వారి పీఏలా..? ఖమ్మం ఇసుక మాఫియాలో పాత్రదారులెవరు? సూత్రదారులెవరు? మంత్రి సీతక్క పీఏ పోస్టు ఊస్టు..? అంటూ ఓ వైపు సోషల్ మీడియాలో ప్రచారం.. జరుగుతుండగానే తాజాగా మరోవైపు మరో ఏడు ఇసుక లారీలు పట్టుబడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు శనివారం ఏడు ఇసుక లారీలను సీజ్‌చేశారు. ఆంధ్రా నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ తరలింపుపై 'నమస్తే తెలంగాణ'లో వస్తున్న కథనాలకు అధికారులు స్పందించారు. భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక జిల్లా అధికారులతో రెండు రోజుల నుంచి సమావేశాలు ఏర్పాటు చేసి ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశాలు జారీ చేశారు. బూర్గంపహాడ్ మండలంలో వారం క్రితం పట్టుకున్న 17 ఇసుక లారీల్లో ఐదు లారీలను పోలీసుల కళ్లుగప్పి డ్రైవర్లు తీసుకెళ్లినట్టు సమాచారం. ఈ విషయం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అధికారులు ఇసుక లారీలకు జరిమానా కూడా విధించక పోవడం గమనార్హం. సీజ్ చేసిన ఇసుక లారీలను ఏదో ఒక పోలీస్‌స్టేషన్‌లో ఉంచాలి. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో రెండు లారీలు ఉండగా, పాల్వంచకు నాలుగు లారీలను తరలించారు. మిగతా లారీలను ఎక్కడ ఉంచారో కూడా అధికారులు చెప్పకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అధికారుల భిన్న వివరణలు

కనిపించకుండా పోయినట్టు ప్రచారం జరుగుతున్న ఐదు లారీలను కూడా స్వాధీనం చేసుకున్నామని మైనింగ్ ఏడీ జైసింగ్ చెప్పగా.. తమ వద్దకు 12 లారీలే వచ్చాయని రవాణాశాఖ జిల్లా అధికారి వేణు సమాధానమివ్వడం గమనార్హం. 12 లారీలపైనే కేసులు నమోదు చేశామని, వాటికే జరిమానా విధించామని ఉన్నతాధికారులకు డీటీవో నివేదిక పంపారు. ఇద్దరు అధికారులు చెరోలా చెప్పడంలో ఐదు లారీల విషయంలో గోప్యత పాటిస్తున్నట్టు తెలుస్తున్నది. కాగా, శనివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మరో ఏడు లారీలను పట్టుకున్నారు. ఓవర్‌లోడ్‌తో వస్తున్న లారీలను పాల్వంచ మండలం నాగారం చెక్‌పోస్టు వద్ద పట్టుకొని పాల్వంచ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇసుక అక్రమ వ్యవహారం ఇలా ఉంటే ఓవర్‌లోడ్‌తో ఇసుక రవాణా కూడా యథేచ్ఛగా కొనసాగుతున్నది.

మంత్రి సీతక్క పీఏ తొలగింపు

ఇసుక దందా వ్యవహారంలో మంత్రి సీతక్క వద్ద పీఏగా పనిచేస్తున్న సుజిత్‌రెడ్డిని తొలగించినట్టు సమాచారం. ఈ నెల 15న 'పేరు సర్దార్'.. దందా జోర్దార్' అనే శీర్షికతో 'నమస్తే తెలంగాణ' మెయిన్ పేజీలో ఇసుక దందాపై కథనం ప్రచురితమైంది. ముఖ్యమంత్రి ఫొటో పెట్టుకొని ఏపీ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో 17 లారీలను అధికారులు అడ్డుకోగా, మంత్రి పీఏ నంటూ, సీఎం కార్యాలయం సూచన మేరకు మంత్రి వద్ద పని చేస్తున్నానని చెప్పి పలుమార్లు ఫోన్ చేసి లారీలను వదలాలనడం, ఈ విషయం బయటకు పొక్కడంతో పీఏను విధుల నుంచి మంత్రి సీతక్క తొలగించినట్టు తెలుస్తున్నది.

చంద్రబాబుపై ఏపీ సీఐడీ చార్జిషీట్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై విజయవాడ ఏసీబీ కోర్టులో చార్జిషీట్ దాఖలైంది. సైబర్ నెట్ కేసులో నిందితుడిగా చంద్రబాబుతోపాటు ఇతరులు కూడా ఉన్నారు. ఈ కేసులో రూ.321 కోట్ల మేర స్కామ్ జరిగిందని సీఐడీ పేర్కొన్నది.

సీఐడీ కస్టడీకి చాంద్‌ఖాన్, జేవియర్

- నకిలీ పాస్‌పోర్టుల కేసులో కోర్టు ఉత్తర్వులు

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): నకిలీ పాస్‌పోర్టు కేసులో కరీంనగర్‌కు చెందిన చాంద్‌ఖాన్‌తోపాటు తమిళనాడు జైలు నుంచి పీటీ వారెంట్‌పై తీసుకొచ్చిన జేవియర్‌ను న్యాయస్థానం సీఐడీ కస్టడీకి అప్పగించింది. చాంద్‌ఖాన్‌ను 5 రోజులు, జేవియర్‌ను 2 రోజులపాటు సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆ ఇద్దరు నిందితులను సోమవారం జైలు నుంచి సీఐడీ కార్యాలయానికి తరలించనున్నారు. ఫేక్ పాస్‌పోర్టుల తయారీ కోసం నకిలీ ఆధార్, ఓటర్ ఐడీ, ఇతర సర్టిఫికెట్లను రూపొందించేందుకు తప్పుడు అడ్రస్‌లను అందించిన వ్యవహారంపై చాంద్‌ఖాన్‌ను.. నకిలీ పాస్‌పోర్టులు పొందిన శ్రీలంక జాతీయులు ప్రస్తుతం ఏ దేశంలో ఉన్నారన్న దానిపై జేవియర్‌ను సీఐడీ అధికారులు ప్రశ్నించనున్నారు. తద్వారా ఈ వ్యవహారంలో ఇంకెవరి హస్తం ఉన్నదో తెలుసుకోనున్నారు. దీంతో ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం కనిపిస్తున్నది.

క్రెడిట్ కార్డు సిబ్బంది వేధింపులు..
దంపతుల ఆత్మహత్య

- కీసర ఠాణా పరిధిలో దారుణ ఘటన
- ఆత్మహత్యకు కారణం క్రెడిట్ కార్డు అధికారులేనంటూ సూసైడ్ నోట్

రాగుల సురేశ్-భాగ్య (ఫైల్)

కీసర, ఫిబ్రవరి 17: క్రెడిట్ కార్డు బిల్లు కట్టలేదనే సాకుతో సిబ్బంది పెట్టిన వేధింపులు భరించలేక దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. తమ ఆత్మహత్యకు కారణం క్రెడిట్ కార్డు అధికారులే నని సూసైడ్ నోట్ రాసి మరీ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ దారుణ ఘటన కీసర ఠాణా పరిధిలో శనివారం చోటుచేసుకున్నది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ లాలాపేట ప్రాంతానికి చెందిన రాగుల సురేశ్ (45), భాగ్య (40) దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేండ్ల క్రితం కీసరకు వచ్చి నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఏండ్ల సాయిక్ (17), భవన్ (15) ఉన్నారు. టాటా క్రెడిట్ లిమిట్స్ అనే సంస్థ నుంచి మూడేండ్ల క్రితం రూ.2 లక్షలు అప్పుగా తీసుకొని ఓ ప్లాట్‌ను సురేశ్ దంపతులు కొనుగోలు చేశారు. ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆరు నెలల క్రితం రాంపల్లిలోని ఆర్ఎల్‌నగర్ కాలనీకి వెళ్లి నివాసం ఉంటున్నారు. క్రెడిట్ సంస్థకు అప్పులో కొంత డబ్బు చెల్లించారు. ఇంకా రూ.3-4 లక్షలు చెల్లించాల్సి ఉన్నది. ఈ క్రమంలో నాలుగు నెలలుగా తరచూ క్రెడిట్ కార్డు సిబ్బంది సురేశ్ నివాసానికి వచ్చి పెండింగ్ బిల్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. తాజా మళ్లీ వచ్చి బిల్లు చెల్లించడం లేదంటూ నానా ఇబ్బందులకు గురిచేశారు. ఈ విషయం ఆ కాలనీవాసులకు తెలియడంతో తమ ఇజ్జత్ పోయిందని తట్టుకోలేకపోయారు. తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. శుక్రవారమే తమ పిల్లలను సురేశ్ దంపతులు అమ్మమ్మ ఇంటికి పంపించారు. 'మా ఆత్మహత్యకు కారణం క్రెడిట్ కార్డు అధికారులేనని' సూసైడ్ నోటు రాశారు. శనివారం ఉదయం టిఫిన్‌లో విషం కలుపుకొని పురుగుల మందు కలుపుకొని తిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న కీసర పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కీసర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేలో 9,000 టెక్నీషియన్ పోస్టులు

(ఎడ్యుకేషన్ డెస్క్, ఫిబ్రవరి 17): దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రైల్వే రీజియన్లలో ఖాళీగా ఉన్న 9,000 టెక్నీషియన్ పోస్టుల భర్తీకి రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) ప్రకటన విడుదల చేసింది. గ్రేడ్-1 టెక్నీషియన్ (సిగ్నల్) పోస్టులు 1,100, గ్రేడ్-2 టెక్నీషియన్ 7,900 ఖాళీలు ఉన్నాయి. అర్హతలు, ఎంపిక తదితర వివరాలను త్వరలో విడుదల చేయనున్నది. ఆయా పోస్టులకు ఆన్‌లైన్‌లో మార్చి 9 నుంచి ఏప్రిల్ 8 మధ్య దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు https://indianrailways.gov.in లో చూడాలని ఆర్ఆర్‌బీ కోరింది.

డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఫలితాల్లో కోరుట్ల యువతి టాప్

కోరుట్ల, ఫిబ్రవరి 17: డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పరీక్ష ఫలితాల్లో జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన మౌనిక స్టేట్ టాపర్‌గా నిలిచారు. బెజ్జారపు మాధవి-వేణుగోపాల్ దంపతుల కూతురు మౌనిక.. టీఎస్‌పీఎస్సీ శుక్రవారం ఫలితాలు ప్రకటించగా, రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచారు. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో 18 డ్రగ్‌ఇన్స్పెక్టర్ పోస్టులకు 2023 మే 19న పరీక్షలు నిర్వహించారు. మొత్తం 450 మార్కులకు గాను మౌనిక 348 మార్కులు సాధించారు. ఆస్సాంలో ఎంఫార్మసీ చదివి గోల్డ్ మెడల్ సాధించారామె. 2019లో పంచాయతీ సెక్రటరీగా పని చేసి, ప్రస్తుతం హైదరాబాద్ ఈఎస్ఐ హాస్పిటల్‌లో ఫార్మసిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

20న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల ప్రొవిజినల్ జాబితాలో ఎంపికైన వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌ను ఈ నెల 20న నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శనివారం ప్రకటించిది. నాంపల్లిలోని కార్యాయలంలో వెరిఫికేషన్ నిర్వహించనున్నట్టు తెలిపారు.

గ్రూపు-4 అభ్యర్థిని ఆత్మహత్య

శిరీష (ఫైల్)

దంతాలపల్లి, ఫిబ్రవరి 17: గ్రూపు-4 పరీక్షలో అర్హత సాధించలేదనే మనస్తాపంతో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన గదరబోయిన బక్కయ్య-భిక్షమమ్మ దంపతుల కూతురు శిరీష (24) హైదరాబాద్ జవహర్‌నగర్‌లో గల ఓ హాస్టల్‌లో ఉంటూ గ్రూపు-4 పరీక్ష రాసింది. తక్కువ మార్కులు రావడంతో శుక్రవారం రాత్రి హాస్టల్‌లో ఫ్యాన్‌కు ఉరేసుకొన్నదని కుటుంబ సభ్యులు తెలిపారు.

సీవోఈ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి17 (నమస్తే తెలంగాణ): సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) కళాశాలల్లో ప్రవేశాలకు ఇటీవల నిర్వహించిన తొలి దశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఫలితాలను వెబ్‌సైట్‌లో ఉంచామని సొసైటీ కార్యదర్శి సీతా లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెరిట్ ప్రకారం 1:5 నిష్పత్తిలో అర్హులను ఎంపిక చేశామని, 25న రెండో దశ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు.

తెలుగు ట్రాన్స్‌లేటర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోలో సమాచార ప్రసార శాఖ (హైదరాబాద్)లో రెండేండ్ల కాల వ్యవధిలో ట్రాన్స్‌లేటర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ మేరకు శనివారం పీఐబీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్ ట్రాన్స్‌లేటర్, సీనియర్ ట్రాన్స్‌లేటర్ (ఇంగ్లిష్ నుంచి తెలుగు) పోస్టులతోపాటు తెలుగు భాషా నిపుణులు, తెలుగు టైపిస్టు ఎంప్యానల్‌మెంట్ కోసం కూడా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. పూర్తి వివరాల కోసం http://pib.gov.in/ indexed.aspxను సంప్రదించాలని సూచించారు.

కాకతీయ జూపార్క్‌కు పెద్దపులి, అడవిదున్న

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): వరంగల్ నగరంలోని కాకతీయ జూపార్క్‌కు త్వరలోనే పెద్దపులి, అడవిదున్నను తీసుకురావడానికి అటవీ శాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. వీటితోపాటు మరో రెండు జింకలను ఏప్రిల్ ఒకటి నుంచి జూపార్క్‌లో సందర్శనకు అందుబాటులో ఉంచుతామని చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఎంసీ పర్గెయిన్ తెలిపారు. ప్రస్తుతం జూపార్క్‌లో సౌకర్యాలు, అదనపు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో ఆయన సమీక్షించారు. కొత్తగా పక్షుల కేంద్రాన్ని, బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించారు.

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 6.00PM
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.15,9.30

ఎఎఎ - అమీర్‌పేట్ 1.20,7.15,10.20
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.50,8.15PM
ఏఎంబి - గచ్చిబౌలి 1.05,7.25,10.30
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.50,7.30PM
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.10PM
పశ్చవెక్టిస్ మాల్ - కూకట్‌పల్లి 4.25PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 6.30PM
ఆర్.కె - బంజారాహిల్స్ 7.30PM
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.35PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 5.00,7.30PM
నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 1.05,7.40,11.00
గలేరియా - పంజాగుట్ట 7.20PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM
పీవీఆర్ - మూసారంబాగ్ 5.00,7.30PM
ప్రెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 7.00PM
ఐకాన్ - హైటెక్ సిటీ 7.20PM
ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.15PM
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 6.40PM
లులు మాల్ - కూకట్‌పల్లి 7.55,11.00
CCPL - మల్కాజ్‌గిరి 1.30,10.40

సినీమా - దిల్‌సుఖ్‌నగర్ 7.20PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 7.20PM
లక్ష్మీవరసింహ - మియాపూర్ 7.30PM
ఎఎంఆర్ - మౌలాలి 1.15,7.45
ప్లాటినమ్ - అమీర్‌పేట 12.00,6.30PM
పివీ మాల్ - ఉప్పల్ 4.30,7.40
టివోలి - సికింద్రాబాద్ 1.45,7.45
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 1.20,4.25,7.30,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.20,9.35
పివీఆర్ప్లానెట్ - కొంపల్లి 1.40,7.30PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 7.35,10.40PM
ఏషియన్‌రాధిక - కాప్రా 7.25PM
జెపి - చందానగర్ 1.10,4.15,7.20,10.25
పివీఆర్ - కూకట్‌పల్లి 1.10,4.15,7.20,10.30
మూవీమాల్ - సనత్‌నగర్ 4.45PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 7.35,10.40
ప్లాటినమ్ - గచ్చిబౌలి 1.30,7.00
జిపిఆర్ - కూకట్‌పల్లి 4.15,7.25

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

శ్రీలక్ష్మీ & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.20,1.20,7.50,10.50
ఆర్.కె - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.05,2.05,5.05,8.05,11.00
నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,5.25,7.50,10.50
పివిఆర్ - ఎర్రమంజిల్ 10.20,1.20,4.20,7.20,10.20
పివిఆర్ - మూసారంబాగ్ 10.40,1.40,4.40,7.40,10.40
పెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50
ఐకాన్ - హైటెక్ సిటీ 10.10,1.10,4.10,7.10,10.10
ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.50,1.50,4.50,7.50,10.50
ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 11.00,2.00,5.00,8.00,11.00
లులు మాల్ - కూకట్‌పల్లి 10.00,1.10,7.35,10.45
CCPL - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.35,10.45
డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 10.00,1.10,4.20,7.30,10.40
మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40

శుభ - శాలిబండ 10.30,1.40,8.00,11.10
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,5.00,8.00,11.00
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00,2.00,5.00,8.00,11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.50,1.50,7.50,10.50
లక్ష్మీవరసింహ - మియాపూర్ 10.20,1.20,7.50,10.50
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,1.25,4.25,7.20,10.15
ఏఎంబి - గచ్చిబౌలి 10.25 10.45,1.20,4.15,7.15,10.20
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.40,1.40,4.40,7.40,10.40
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.50,1.50,4.50,7.50,10.50
ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.30,7.30,10.30
పశ్చవెక్టిస్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.30,7.30,10.30
అశోక ఎ/సి - వై.జంక్షన్ 10.40,1.40,4.40,7.40,10.40
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,1.00,4.30,7.00,10.30
మూవీమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.00PM

ఎఎంఆర్ - మౌలాలి 9.30,10.30,12.30,1.30,3.30 4.30,6.30,7.30,9.30,10.30
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,11.45,2.30,5.15,8.00,10.45
పివీఆర్ప్లానెట్ - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25
టివోలి - సికింద్రాబాద్ 11.15,2.00,4.50,7.50,10.40
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00,1.50,4.40,7.30,10.30
పివీఆర్ప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.45,1.40,4.35,7.30,10.25
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.50,1.45,4.40,7.35,10.30
పివీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.40,7.35,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్‌రాధిక - కాప్రా 10.45,1.40,4.35,7.30,10.25
జెపి ఎ/సి - చందానగర్ 10.45,1.40,4.35,7.30,10.25
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,1.30,4.30,7.30,10.30

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 2.15,9.00
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15PM
ఏఎంబి ఎ/సి - గచ్చిబౌలి 1.05,4.15,7.20,10.35
ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట్ 1.35,7.40,10.30PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.30,2.20,5.05,8.00,10.45
ఐనాక్స్ - బంజారాహిల్స్ 12.00,7.00,10.20PM
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 12.20,3.40,7.00,10.20
ఎం.పి.మాల్ - కాచిగూడ 3.30,10.20PM
పశ్చవెక్టిస్ - కవాడిగూడ 12.00,6.40,10.00PM
అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.10,6.40,10.00PM
ఆర్.కె - బంజారాహిల్స్ 1.10,7.40PM
పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.15,7.35,10.55PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.35,7.35,10.55PM
ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.20,1.40,5.00,7.40,11.00
గలేరియా - పంజాగుట్ట 1.40,7.30,10.55PM
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,4.25,11.00PM
పివీఆర్ - మూసారంబాగ్ 1.35,7.35,11.00PM
పెస్టన్ ప్లేమ్ - గచ్చిబౌలి 1.00,4.20,7.40PM
వెంకటరమణభద్రాభితి - కాచిగూడ 11.15,6.15PM
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మీ కాకామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC శ్రీలక్ష్మీ - కర్మన్‌ఘాట్ 11.30,6.30PM
పివీఆర్ ఐకాన్ ఎ/సి - హైటెక్ సిటీ 12.40,7.35,11.00PM
పివీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 12.45,7.35,10.55PM
పివీఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 12.10,3.30,6.50PM
లులు మాల్ ఎ/సి- కూకట్‌పల్లి 12.00,4.20,10.55PM
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.30,4.50,10.30
డి.ఎస్.ఎల్ ఎ/సి - ఉప్పల్ 10.30,1.30,8.00,11.15
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 12.30,4.20,7.35PM
శుభ ఎ/సి - శాలిబండ 12.00,1.25,11.20PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.30,7.30,10.20PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.20,7.30,10.20
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 10.10,1.30,7.30,10.20
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 3.30,10.00PM
లక్ష్మీవరసింహ - మియాపూర్ 1.10,7.40PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.40
ప్లాటినమ్ - అమీర్‌పేట్ 1.15,3.15,7.15,9.45
ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.10,1.00,4.00,7.00,10.30
తారకరామ 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిపూజ ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఎంఎంఆర్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,1.00,4.00,7.00,10.30
పివీఆర్ప్లానెట్ - కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.30
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.30,4.30,7.30,10.30
జెపి ఎ/సి - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.30,1.30,4.30,7.30,10.30
షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్ 11.15,6.15,9.45PM
ఫ్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి 10.30,2.00,8.00,10.30
జెపి ఎ/సి - చందానగర్ 1.20,5.25,7.30,10.35
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

GLOBAL CINEMAS LLP

ఈనెల 23న బ్రహ్మాండమైన విడుదల



తారకరామ - కాచిగూడ 11.15,6.00
వెంకటరమణభద్రాభితి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 2.30,9.30
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
భూజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
పర్వతి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

పంపుహౌస్ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
ముక్కారామక్క 35 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి - చిలకలగూడ 11.00,2.00,6.00,9.00